సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 24 । డిసెంబర్ । 2023



ఉత్తర ద్వార వైభవం 8లో

ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్తరద్వార దర్శనం కనులపండువగా జరిగింది.



సిరులతల్లికి ప్రత్యేక పూజలు

మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విశాఖలోని కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన

విశాఖ పీలానగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం లక్ష పుష్పార్చనను ఘనంగా నిర్వహించారు.

చాపరాయి ధగధగ

ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతాన్ని సందర్శకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం పాడేరు ఐటీడీఏ ప్రణాళిక రూపొందించింది. ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోంది. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

- పర్యాటకుల మదిని దోచేలా జలపాతం ఆధునికీకరణ
- పూర్తిస్థాయిలో మౌలిక వసతులు
- రూ.40 లక్షలు వెచ్చించిన పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్
- నెలాఖరులోగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు



విద్యుత్ దీప కాంతుల్లో చాపరాయి జలపాతం పార్కు

డుంబ్రిగుడ: దేశ విదేశాల నుంచి తిలకించేందుకు వస్తున్న పర్యాటకులను ఆకట్టుకునేందుకు కొత్త అందాలతో చాపరాయి జలపాతం ముస్తాబవుతోంది. ఇక్కడ నిత్యం జలపాతం ప్రవహించడం వల్ల సీజన్‌తో సంబంధం లేకుండా సందర్శకులు వస్తుంటారు. అక్టోబర్ నుంచి జనవరి, మార్చి నుంచి జూన్ వరకు నిత్యం పర్యాటకుల తాకిడి ఉంటుంది. అందుకు తగ్గట్టుగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ సంకల్పించారు. జలపాతం అభివృద్ధికి వెనువెంటనే ఐటీడీఏ నుంచి రూ.40 లక్షలు వెచ్చించారు.

- మైదాన ప్రాంతంనుంచి చాపరాయి జలపాతాన్ని తిలకించేందుకు వస్తున్న పర్యాటకుల్లో మహిళలు స్నానాలు చేసి దుస్తులు మార్చుకునేందుకు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకంగా గది, మరుగుదొడ్లు ఏర్పాట్లు చేశారు.
- ముఖద్వారం నుంచి జలపాతం వరకు కూడా ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. చిన్నారులు ఆడుకునేందుకు పరికరాలు, గార్డెన్ ఏర్పాటుచేశారు.
- జలపాతం సందర్శనకు వచ్చే పర్యాటకులు, వన భోజనాల నిర్వాహకులు తాగునీటికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్య పరిష్కరించే చర్యల్లో భాగంగా తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.
- ప్రమాదాల నివారణలో భాగంగా గెడ్డ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. జలపాతం సమాచారం తెలిపేందుకు, పర్యాటకులను అప్రమత్తం చేసేందుకు గైడ్‌ను ఏర్పాటుచేశారు.

విద్యుత్ కాంతుల్లో ..

మెర్క్యురీ విద్యుత్ దీప కాంతులతో చాపరాయి జలపాతం పరిసరాలు ధగధగలాడుతున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టకముందుకు సాయంత్రం ఆరు గంటలు దాటితే అంధకారం నెలకొనేది. ఇప్పుడు ఆధునికీకరణలో భాగంగా మెర్క్యురీ దీపాలు ఏర్పాటుచేశారు.

కాటేజీలు, రోప్‌వే..

జలపాతం పరిసరాలు విశాలంగా ఉండటంతో పర్యాటకులు ఉండేలా కాటేజీలు నిర్మించేందుకు ఐటీడీఏ చర్యలు చేపట్టింది. సాహస క్రీడల్లో భాగంగా రోప్‌వే అందుబాటులోకి రానుంది.



అభివృద్ధి చేసిన పార్కు పరిసరాలు



జలపాతం వద్దకు ఏర్పాటుచేసిన మెట్ల మార్గం

బస చేసేలా సౌకర్యాలు కల్పించాలి



దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఉండేందుకు అనువుగా సౌకర్యాలు కల్పించాలి. ఇప్పటివరకు ఐదు సార్లు ఇక్కడి వచ్చాను. అభివృద్ధి చేసిన తరువాత గతం కంటే ఇప్పుడు ఎంతో భిన్నంగా ఉంది. తీరిక దొరికితే మళ్లీ మళ్లీ రావాలనిపిస్తోంది. మధుర జ్ఞాపకంగా ఉండేలా తీర్చిదిద్దారు.

– ఉదయ్, పర్యాటకుడు, విశాఖపట్నం

నెలాఖరులోగా ప్రారంభిస్తాం



చాపరాయి జలపాతం వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేశాం. చిన్నచిన్న పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా వెంటనే పూర్తిచేసి నెలాఖరులోగా ప్రారంభిస్తాం. సందర్శకులు బసచేసేందుకు అనువుగా కాటేజీలు ఏర్పాటుచేసి స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– మురళి, టూరిజం మేనేజర్, ఐటీడీఏ, పాడేరు

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుల నియామకం

సాక్షి, పాడేరు: జిల్లాలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి చింతపల్లి, జి.మాడుగుల మండలాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులను ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. చింతపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడిగా గెమ్మెలి రవి, జి.మాడుగుల మండల యువజన విభాగం అధ్యక్షుడిగా సల్లంగి గోపాల నర్సింగ ప్రశాంత్‌ను నియమించినట్టు పేర్కొంది.

పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

రాజవొమ్మంగి: టెన్త్ పాసైన గిరిజన యువతీ యువకులకు జీడీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు జడ్డంగి ఎస్‌ఐ రఘునాథరావు తెలిపారు. శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులకు ఈనెల 26న రంపచోడవరంలో స్క్రీనింగ్ టెస్ట్ జరుగుతుందన్నారు. ఈ పరీక్షలో 50 మందిని ఎంపిక చేసి అడ్డతీగలలో 40 రోజుల పాటు శిక్షణ ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

వీకెండ్ సందడి



వంజంగి కొండకు తరలివచ్చిన పర్యాటకులు



కొత్తపల్లి జలపాతం వద్ద రద్దీ

పాడేరు రూరల్ : జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో వీకెండ్ సందడి నెలకొంది. వేకువ జామున వంజంగి హిల్స్‌కు చేరుకుని ప్రకృతి రమణీయ దృశ్యాలను తిలకించారు. కొండ దిగువున రిసార్టులు, హోటళ్లలో బస చేశారు. కొత్తపల్లి జలపాతం పర్యాటకులతో కిక్కిరిసింది. జలపాతంలో స్నానాలు చేస్తూ సందడి చేశారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉత్సాహంగా గడిపారు. పర్యాటకుల రాకతో శనివారం పాడేరు పట్టణం రద్దీగా మారింది.

జెండాకొండకు పర్యాటకుల తాకిడి



జెండాకొండకు వెళ్తున్న సందర్శకులు

హుకుంపేట: మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన జెండాకొండకు శనివారం భారీగా పర్యాటకులు తరలివచ్చారు. వాహనాల్లో కొండ దిగువలోని ఓలుబెడ్డ గ్రామం చేరుకున్నారు. అక్కడ నుంచి కొండపైకి కాలినడకన వెళ్లారు. ప్రకృతి అందాలతోపాటు తేనెపట్టు గుహలను తిలకించారు. గొడుగురాయి,హుండీ జలపాతాలను సందర్శించారు.

మరో నలుగురికి కరోనా

మహారాణిపేట: జిల్లాలో మరో నలుగురికి కరోనా సోకింది. దీంతో మొత్తం ఈ సంఖ్య ఏడుకు చేరింది. వీరి నుంచి సేకరించిన నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పుణె పంపినట్లు ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. వీరికి సోకింది ఏ వేరియంట్ అన్న విషయం నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. కాగా.. గడిచిన 24 గంటల్లో 24 మందికి పరీక్షలు చేయగా..నలుగురికి కరోనా నిర్ధారణ జరిగింది. కైలాసపురం ప్రాంతానికి చెందిన 51 ఏళ్ల మహిళ ప్రభుత్వ ఊపిరితిత్తుల ఆస్పత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతోంది. కరోనా లక్షణాలు కనిపించడంతో ఆమెకు పరీక్షలు చేయగా.. కరోనా నిర్ధారణ అయింది. ఆమెకు వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నారు. మిగిలిన ముగ్గురు వివిధ ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

కోవిడ్ సేవలకు విమ్స్ సిద్ధం



విమ్స్‌లో సిద్ధం చేసిన పడకలు

ఆరిలోవ: కోవిడ్ మహమ్మారి మళ్లీ పడగ విప్పుతోంది. దీంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్) కోవిడ్ రోగుల సేవల కోసం సిద్ధం చేశారు. ఇక్కడ 20 ఆక్సిజన్ పడకలను సిద్ధం చేసినట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. ప్రస్తుతం వచ్చిన కొత్త వేరియంట్ అంత ప్రమాదకరం కానప్పటికీ.. ప్రజలు మాత్రం జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇక్కడ పడకలతో పాటు వైద్యులు, సిబ్బంది, మందులు, ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేశామన్నారు. వైద్యులు, సిబ్బందికి అవసరమైన కోవిడ్ కిట్లు, మాస్కులు, ఫేస్ మాస్కులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతమే లక్ష్యం



ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

అరకులోయ రూరల్: వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు పిలుపునిచ్చారు. మండలంలో కొత్తభల్లుగూడ పంచాయతీ గద్యగూడలోని ఆయన ఫాంహౌస్‌లో శనివారం అరకు నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా కార్యకర్తలంతా పనిచేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదన్నారు. అభివృద్ధి కూడా జరగలేదన్నారు. జగనన్న పాలనలో అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయనను రెండో సారి సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామ స్థాయిల్లో ప్రజలకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. పెదబయలు ఎంపీపీ వరహాలమ్మ, అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, హుకుంపేట జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర సలహాదారు వంతల త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్యామ్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్యామ్ కుమార్

పాడేరు: వినియోగదారులు హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండటమే కాకుండా ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్యామ్‌కుమార్ సూచించారు. జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 38వ జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వస్తు సేవలు పొందే విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి వినియోగదారుడు ఏదైనా వస్తువు కొనేముందు వస్తువు యొక్క కాలపరిమితి, నాణ్యత సరి చూసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన వస్తువులు అమ్మితే వినియోగదారుల సంఘాలకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రస్తుత కాలంలో అధికంగా డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని వాటిలో కూడా మోసాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. వాట్సాప్ లింక్‌లపై క్లిక్ చేసి మోసపోవద్దన్నారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బూడిదె చిట్టిబాబు మాట్లాడుతూ వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రశీదు పొందాలన్నారు. వస్తు సేవల విషయంలో జాప్యం, అలసత్వం జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దీంతో సత్వర న్యాయం అందుతుందన్నారు. ఈ కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కిముడు రమేష్‌బాబు, సంయుక్త కార్యదర్శి ఒలిబిరి బాలరాజు, ప్రతినిధులు మచ్చయ్య, ధర్మయ్య, సీతారం, సన్యాసినాయుడు, బైరాగినాయుడు, మహిళ ప్రతినిధులు సూర్యకళ, రమణమ్మ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పరుగుపందెం పోటీలకు అరకు విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

అరకులోయ టౌన్: కాకినాడ జిల్లా సామర్లకోటలో ఈనెల24న జరగనున్న రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పరుగుపందెం పోటీలకు తమ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు ఎస్.ఇమ్మానుయేలు, ఎస్.సీతారం ఎంపికై నట్టు ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్ శనివారం తెలిపారు. ఈనెల 16న విశాఖపట్నంలోని జరిగిన క్రాస్ కంట్రీ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. స్పోర్ట్స్ ఇన్‌చార్జి నాగబాబు, పీడీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మెనూ అమలు చేయకుంటే చర్యలు

ఐటీడీఏ పీవో కావూరి చైతన్య



సమావేశంలో మాట్లాడుతున్న పీవో చైతన్య

చింతూరు: మధ్యాహ్న భోజన పథకం, వసతిగృహాల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పాఠశాలల నిర్వహణ పట్ల జరిగే తప్పులకు సంబంధిత ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించి ఐటీడీఏకు నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు రోల్‌మోడల్ ఉంటూ పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. జగనన్న విద్యాకానుక అందుకున్న విద్యార్థులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును యాప్‌లో సమయపాలన ప్రకారం నమోదు చేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని పీవో తెలిపారు. పదో తరగతి ఫలితాలు వందశాతం సాధించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించిన సమాచారం స్పష్టంగా ఉండాలని సూచించారు. నాడు-నేడు నిధులు, నిర్వహణ నిధులు సక్రమంగా వినియోగించాలని పీవో ఆదేశించారు. విద్యార్థులందరికీ హెచ్‌బీ రక్తపరీక్షలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కంచర్ల సుజాత, ఎంఈవోలు లక్ష్మీనారాయణ, బాలరాజు, సీఎంవో సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



అరకులోయలో కమ్ముకున్న పొగమంచు

సాక్షి, పాడేరు: ఏజెన్సీలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చింతపల్లిలో 11.2, పాడేరు, అరకులోయలో 12 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. ఉదయం పది గంటల వరకు మంచు కురుస్తూనే ఉంది. చలిగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది. చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.

కమ్మేసిన మంచు తెరలు



ఇంట్లో మంట కాగుతున్న స్థానికులు



మంచులో పనులకు వెళ్తున్న గిరి మహిళలు

ఆంధ్రా ఒడిశా సరిహద్దులో..

ముంచంగిపుట్టు: ఆంధ్రా ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో గత కొన్ని రోజులుగా దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఉదయం 9గంటలైనా మంచు తెరలు వీడడం లేదు. వాహనచోదకులు హెడ్‌లైట్ల వెలుతురులో రాకపోకలు సాగిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చలి తీవ్రత నెలకొంటోంది. కొంత మంది ఇంటిలోనే బొగ్గులతో అగ్గి రాజేసుకుని కాగుతున్నారు. రోజు వారీ పనులకు వెళ్లే గిరిజనులు చలి, మంచుతో ఇబ్బందులు పడుతున్నారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన PIL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

24-12-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

అల్యూమినా లోడింగ్‌లో సరికొత్త రికార్డు

బీచ్‌రోడ్డు: విశాఖ పోర్టు చరిత్రలో అత్యధికంగా అల్యూమినా లోడింగ్ చేసి రికార్డు సృష్టించారు. ఈస్ట్ క్వే 6 వద్ద ఎంవీ ఫెయిత్ షిప్‌లో 8055 మెట్రిక్ టన్నుల కాల్సిన్డ్ అల్యూమినాను ఉత్కల్ అల్యూమి ఇంటర్నేషనల్ సంస్థ లోడింగ్ చేసింది. గతంలో 7,565 మెట్రిక్ టన్నుల లోడింగ్ రికార్డు ఉంది. ఈ సందర్భంగా పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్, సిబ్బందిని పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు అభినందించారు.

మారేపల్లిలో భారీ కొండ చిలువ హతం



రైతుల చేతిలో హతమైన భారీ కొండ చిలువ

దేవరాపల్లి: మండలంలోని మారేపల్లి గ్రామ శివారు పెనగంటి వారి కల్లాల వద్ద శనివారం భారీ కొండ చిలువ హతమైంది. సుమారు 11 అడుగుల పొడువున్న కొండ చిలువ పశువుల పాకలోకి ప్రవేశించి పశువులపైకి దాడి చేసేందుకు ప్రయత్నించింది. భయాందోళనకు గురైన పశువులు బిగ్గరగా అరవడంతో సమీప రైతులు అతి కష్టం మీద కర్రలతో కొట్టి దానిని హతమార్చారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
SALES EXECUTIVES
(M/F) Age below 35 years
Qual : Degree (Pass/Fail)
Walk-in from 11 am to 5 pm
MVS JEWEL PARK
Ph: 93915 66555

WANTED
♦ SITE ENGINEER ♦ EXECUTIVE OFFICE ASSISTANT ♦SALES/ MARKETING EXECUTIVE
♦ FRONT OFFICE ASST or RECEPTIONIST.
Min. 5 yrs exp. in specific field. Proficiency in English and Telugu language reading and writing. Expertise in Computer skills, especially Excel sheets. Interested candidates send their resumes to:
hr.tsf@hkmvizag.org
Mob: 8367026787

ఉత్తర ద్వార వైభవం



తిరువీధి ఊరేగింపులో భక్తులు



ఉత్తరద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

- శేషతల్పంపై వైకుంఠవాసుడిగా దర్శనమిచ్చిన అప్పన్న
- పరవశించిన భక్తజనం

సింహాచలం: వైకుంఠ వాసా పాహిమాం.. పాహిమాం.. అనాథరక్షకా పాహిమాం.. పాహిమాం అంటూ భక్తుల శరణఘోషతో సింహగిరి మార్మోగింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్తరద్వార దర్శనం కనులపండువగా జరిగింది. ఆలయ ఉత్తర రాజగోపురంలో శ్రీదేవి, భూదేవి సమేతుడై స్వామి శేషతల్పంపై కొలువుదీరగా.. భక్తులు తనివితీరా దర్శించుకొని పరవశించారు.

ఒంటిగంట నుంచి వైదిక కార్యక్రమాలు

శనివారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వైదికులు పూజలు నిర్వహించారు. స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ఆరాధన చేశారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని వైకుంఠవాసుడిగా అలంకరించారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను విశేషంగా తీర్చిదిద్దారు. అనంతరం స్వామిని, అమ్మవార్లను శేషతల్పంపై వేంజేపచేసి తిరువీధి నిర్వహించారు. ఆలయ ఉత్తరద్వారం వద్ద కొంతసేపు వేంజేపచేసి స్వామిపై ఉన్న మేలిముసుగు తొలగించారు. అక్కడ తొలిదర్శనాన్ని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతి రాజుకు అందజేశారు. అక్కడి నుంచి స్వామిని తీసుకెళ్లి ఆలయ ఉత్తరరాజగోపురంలో వేదికపై వేంజేపచేశారు. ఉదయం 5.30 నుంచి 11.30 గంటల వరకు భక్తులకు దర్శనాన్ని అందజేశారు. అనంతరం స్వామికి సింహగిరి మాడవీధిల్లో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు సాతులూరి నరసింహాచార్యులు, రాజీవ్‌లోచన్ పూజలు నిర్వహించారు.

సింహాచలం.. మహా క్షేత్రం: స్వరూపానందేంద్ర సరస్వతి

సింహాచలం క్షేత్రం మహా క్షేత్రమని, యావత్ భారతదేశంలో ఉన్న నారసింహ క్షేత్రాల్లో కల్లా ఎంతో ప్రాముఖ్యమైనదని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్తరద్వార దర్శనం చేసుకున్న అనంతరం స్వామీజీ మీడియాతో మాట్లాడారు. ముక్కోటి ఏకాదశి రోజున మహా విష్ణువు స్వరూపాన్ని దర్శిస్తే ఐశ్వర్యం, భోగ భాగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. భగవంతుడి కృప దేశానికి, రాష్ట్రానికి పరిపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

రంగనాథుడిగా ఉపమాక వెంకన్న



రంగనాథునిగా భక్తుల దర్శనమిస్తున్న స్వామివారు



స్వామి వారి ఊరేగింపులో భక్తులు

నక్కపల్లి : ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన వేంకటేశ్వర స్వామివారు రంగనాథుని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు శయనిస్తుండగా శ్రీదేవి,భూదేవి కాళ్లువత్తుతున్నట్టుగా అలంకరించిన రూపాన్ని భక్తులు దర్శించుకుని ఆనందంతో మురిసిపోయారు. దేశంలో ఏ ఆలయంలో లేని విధంగా స్వామివారికి ఎనిమిది అలంకరణలతో, ఎనిమిది వాహనాల్లో తిరువీధిసేవలు నిర్వహించారు. గరుడాద్రిపై కల్కి అవతారంలో షడ్భుజాలతో స్వయం వ్యక్తమై వెలసిన స్వామివారికి ముక్కోటి ఏకాదశిసందర్భంగా అర్చక స్వాములు కష్ణమాచార్యులు ఉదయం 3గంటలకు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం గరుడాద్రిపై వెలసిన మూలవిరాట్ దర్శనభాగ్యాన్ని ఉత్తర ద్వారంగుండా భక్తులకు కల్పించారు. తెల్లవారుజామున నాలుగు గంటలనుంచే మెట్ల మార్గం భక్తులతో కిటకిటలాడింది. సాయంకాలారాధనలో భాగంగా నిత్యార్చనలు,బాలభోగ,రాజభోగనివేదన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవేంకటేశ్వరస్వామిని రంగనాథునిగా అలంకరించి పుణ్యకోటి వాహనంపైన, రాజాది రాజ వాహనంలో ఆండాళ్లమ్మవారిని, సత్యభామ, రుక్మిణీ సహిత వేణుగోపాల స్వామిని పొన్నవాహనంలోను, ఆంజనేయవాహనంలో సీతారాములను, హంసవాహనంలో శయన పెరుమాళ్లను, లక్కగరుడ వాహనంలో చిన్నికష్ణుని గజవాహనంలో ప్రాకార పెరుమాళ్లను, పల్లకిలో బుల్లిరాముడను వేంచేయింపజేసి ఉపమాక మాడ వీధుల్లో ఎనిమిది వాహనాల్లో స్వామివారు తిరువీధిసేవలకు బయలుదేరడంతో వందలాది మంది భక్తులు స్వామివారితోపాటు వెళ్లారు. ఉపమాక శ్రీనివాస భజన బృందం, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కళాకారులు వాహనాల ముందు కోలాటాలు ప్రదర్శించడంతో పాటు భజన గీతాలు ఆలపించారు. తిరువీధిసేవల అనంతరం ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి బాలభోగనివేదన, రాజభోగనివేదన, విశేష పూజలు తీర్థగోష్టి, ప్రసాదవినియోగం జరిగాయి. అర్చకులు కష్ణమాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, రామగోపాలాచార్యులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంతో అధిక దిగుబడి

ఉపాధి హామీ పథకం పీడీ సందీప్

బుచ్చెయ్యపేట: సమీకృత వ్యవసాయంతో రెట్టింపు పంట దిగుబడి, ఆదాయాన్ని సాధించవచ్చని, ఈ దిశగా రైతులు కృషి చేయాలని జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్(పీడీ) సందీప్ తెలిపారు. కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో ఉన్నతి నైపుణ్యాభివృద్ధిపై శనివారం రైతులకు అవగాహన తరగతులు నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న 24 మండలాల రైతు కూలీలు, మేట్‌లు, ఏపీవోలతో ఉన్నతి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రైతులు ముందుగా ప్రకృతిలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటికి అనుగుణంగా పంటల సాగు చేపట్టాలన్నారు. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావానికి తగ్గట్టుగా శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అనుబంధ విభాగాల అధికారుల సూచనలు, సలహాల మేరకు సాగు చేయాలన్నారు. పంటల సాగు, మేలు రకాల విత్తన ఉత్పత్తి, దిగుబడులపై కేవీకే శాస్త్రవేత్తలు సత్తిబాబు, బాబు, కిషోర్, మహాలక్ష్మి, సౌజన్య, స్రవంతి తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. డ్వామా అదనపు పీడీ రోజారాణి, ఏపీడీ శ్రీనివాస్, మణికుమార్, ఏపీవో మురళి, ఈసీ కొండాజీ తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుకు వాతావరణం అనుకూలం

అనకాపల్లి: ప్రస్తుత వాతావరణం రబీ సాగుకు అనుకూలమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం ఏడీఆర్ పి.వి.కె. జగన్నాథరావు తెలిపారు. స్థానిక ఆర్‌ఏఆర్‌ఎస్‌లో శనివారం జరిగిన టీఎస్వీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిచాంగ్ తుపాను తర్వాత నేలలో లభిస్తున్న తేమ శాతం రబీపంటల సాగుకు అనుకూలిస్తుందన్నారు. తుపాను వర్షాలకు వరిపంటకు మాత్రమే నష్టం ఏర్పడిందని, చెరకు, పెసర, మినుము, జనుము, నువ్వు, మొక్కజొన్న, చోడిపంటలకు అనుకూలించిందన్నారు. నేలలో లభిస్తున్న తేమను ఉపయోగించుకుని రబీపంటలు ముఖ్యంగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో రబీపంటలకు అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రబీపంటను ప్రోత్సహించడం ద్వారా అధిక ఆదాయాన్ని రైతులు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏడీఏలు, ఆర్‌ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

చిన్నారిని చిదిమేసిన లారీ



గాయపడిన దంపతులు మదీనావల్లి, హసీనాబీబీ



ప్రమాదంలో మృతి చెందిన అఫ్సీన్

- రేగుపాలెం వద్ద స్కూటీని ఢీకొని, వాహనంతో పరారైన డ్రైవర్
- విశాఖ నుంచి ఎస్.రాయవరం వెళ్తుండగా ప్రమాదం
- ముగ్గురికి గాయాలు
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

యలమంచిలి రూరల్: లారీ డ్రైవర్ నిర్లక్ష్యం ఆరు నెలల చిన్నారి ప్రాణాలను బలిగొంది. అత్తారింటికి ఆనందంగా వెళ్తున్న విశాఖ మద్దిలపాలెంకు చెందిన మదీనావల్లీ కుటుంబం యలమంచిలి మండలం రేగుపాలెం హైవే కూడలి వద్ద శనివారం రోడ్డు ప్రమాదానికి గురైంది. చిన్నారి మృతిచెందగా, ముగ్గురు గాయపడ్డారు. యలమంచిలి రూరల్ ఎస్‌ఐ సన్నిబాబు అందజేసిన వివరాల ప్రకారం విశాఖనగరం మద్దిలపాలెంలో ఫ్యాన్సీ దుకాణం నిర్వహిస్తున్న మహ్మద్ మదీనావల్లీ, భార్య హసీనా బీబీ, కుమారుడు మంజన్, 6 నెలల పాప అఫ్సీన్‌తో ఎస్.రాయవరంలో ఉన్న అత్తవారింటికి స్కూటీపై బయలుదేరారు. రేగుపాలెం హైవేకూడలి వద్దకు చేరుకున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొంది. దీంతో వారంతా రోడ్డుపై పడిపోయారు. రోడ్డుపై పడిపోయిన చిన్నారి అక్కడికక్కడే మరణించింది. ప్రమాదానికి కారణమైన లారీతో సహా డ్రైవర్ పరారయ్యాడు.

హైవే నిర్వహణ పనుల కారణంగా రహదారికి సగభాగం వరకూ స్టాపర్లు ఉండడం, లారీ డ్రైవరు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే పరవాడ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, అచ్యుతాపురం సీఐ బుచ్చిరాజు, యలమంచిలి రూరల్ ఎస్‌ఐ సన్నిబాబు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన మదీనావల్లీ, భార్య హసీనా బీబీ, కుమారుడు మంజన్‌లను చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి అంబులెన్సులో తరలించారు. మదీనావల్లీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ సన్నిబాబు తెలిపారు. పరారైన వాహనం, అందుకు కారణమైన డ్రైవర్‌ను గుర్తించడం కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. కుమార్తె మరణించడంతో మదీనావల్లీ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Automobiles

VEHICLE FOR SALE
■ 14 Tyres తారు ట్యాంకర్స్ ఉన్నవి ఉన్నట్లుగా అమ్మబడును. కావలసిన వారు డైరెక్ట్‌గా వచ్చి చూసుకోగలరు. TATA-2 No's, Mahindra-2No's, Eicher-7 No's. ✆ 8142668666, 9000122411. [B-190899]

Education

■ డైరెక్ట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Furthier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796960]

ADMISSIONS
■ M.Com, MA English, Spot / M.Q Admissions Last Date: 29/12/2023. Ladies no Tution Fee, Gents 5,000/- PLNM Degree College, Opp: ANU, Gnt. 9177408565 [G-781740]

HOME TUITIONS
■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5285]

TUITIONS
■ Inter (All Subjects) Eamcet, BE, B.Tech, Polytechnic, BSC, MCA, Spoken English / Hindi / Computers CC++, Java Python, Dwarakanagar. Cont : 93470 46459 [V- 3971]

Goods

SECOND SALE
■ ఆఫీస్ సామానులు అన్నీ ఉన్నాయి. ఇంటీరియర్ లైట్స్ ఫ్రేమ్స్, 30 గేజ్ స్టెయిన్‌లెస్ స్టీల్ స్టాండ్స్ 8-2, ఆటో కంట్రోల్ ఫ్రిజ్ -1, ఓవెన్, ఏసీలు -2, బోర్డ్స్-2, సర్వీస్ సింగిల్ టేబుల్ సెట్-22. 40 లక్షల విలువైన సామానులు 15 లక్షలకే ఇవ్వబడును. ఫోన్: 83049 46725 [V- 797400]

VILLAS FOR SALE
2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI
45&55 Lakhs Including GST
98480 39898
70138 77535

Real Estate

COMMERCIAL SPACE FOR SALE
■ Commercial Show Room 2 Floor Building E/F 316 Sq.Yds 40' Road Good Price Immediately Reg. at Suryabagh. Ph : 79958 81655 [V-874]

FLAT FOR SALE
■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2303]

■ 1600 Sft New 3 Bed Room Flat North Facing Lift Carparking at Lawsons bay Colony, Vizag. Ph : 99492 92699 [V-5284]

■ 1200 Sft North & East Facing Opp : Rythu Bazar Seethammadhara Vizag Flat For Sale. Cont : 73869 33339, 98483 11119 [V-2934]

■ కూర్మన్నపాలెం జంక్షన్ దగ్గరగా ఉన్న వైజాగ్ ప్రొఫైల్ అపార్టుమెంట్ నందు 1535 చ॥అ॥ గల ఫ్లాట్ నెం.101 కనీసపు ధర రూ.55,26,000/-గా నిర్ణయించబడి బ్యాంకు వేలము నందు అమ్మబడును. ఫోన్: 98496 36969 [V-2222]

■ వడ్లపూడి, లక్ష్మీపురము కాలనీ నందు 107 చ॥గ॥లలో గల ప్లాటు నెం.1088 గల నివాస భవనము యొక్క కనీసపు ధర 39,45,000/-గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును. ఫోన్: 98496 36969 [V-2222]

■ గాజువాక 18 కి.మీ. దేశపాత్రునిపాలెం దగ్గరలో పంచాయతీ ప్లాట్స్ రూ.2800/-, వుడా ప్లాట్స్ రూ.4500/-, ఫార్మ్ లాండ్స్ Sqyd రూ.1500/-. రెసిడెన్షియల్ ఏరియా GVMC లిమిట్స్‌లో కలవు. ఫోన్: 91542 33332, 91336 22282 [V-791075]

■ Sujatha Nagar, 2BHK, Flat For Sale, 41 Lakhs, 1125 Sft. Flat, Car Parking, Lift, Ceiling, Wood Work, Generator Available. Ph: 8019478868. [V- 11469]

■ 2BHK 1090 & 1065 Sft. @ Kurmannapalem VUDA Phase-II, Park Facing Flats for Sale. Cont : 98482 67945, 94370 70145 [V- 5971]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards, 13yrs old, Near NH-5, Laxminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8082]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 94401 29192, 99087 18999. [C-1263664]

INDUSTRIAL SHED
■ For Sale. Land Measuring 1550 Sq. Yds & Industrial Sheds with 74 HP Power in Industrial Estate, Visakhapatnam - 530007. Ph: 9505599910 [H-1018]

HOUSE FOR SALE
■ House for sale Nallapadu Housing board colony, high no: 111, 316 yards west face, Contact: 94402 47076 [C-777283]

LAND FOR SALE & DEVELOPMENT
■ గజపతినగరంలో NH-43కి హైవేకు 100 మీటర్లు దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. లేదా డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును.సంప్ర : 83176 43885 [V- 797075]

PLOT FOR SALE
■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 797074]

■ VUDA 269 Sqyds (39x62) W/F 50 Feet Road 330 Sqyds (43.6x70) W/N/F 60 F & 100 F. Rd. 165 Sqyds (43.6 x 35) 178 Sqyds (30x54) S/F Vepagunta to Gosala Near BRTS 200 'F' Road Facing. SIMHAPURI Layout. Cont : 83094 94629, 98851 80930 [V-2933]

■ క్రిస్మస్, న్యూ ఇయర్ & సంక్రాంతి సందర్భంగా ఆనందపురం, విజయనగరంలో రెడీ టు కన్‌స్ట్రక్షన్ సైట్ కొనుగోలుపై రూ.1 లక్ష విలువైన ఎలక్ట్రికల్ బైక్ ఫ్రీ లేదా రూ. 1 లక్ష క్యాష్ ఇవ్వబడును. సంప్ర : 73308 11149 [V-2939]

■ For Sale : 361 Sq yards Plot at Dharmapuri Venkateshwara Nagar Layout Plot No:15 Vizianagaram. Cont : 94938 87644, 94904 59019 [V- 2307]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర్లో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్ హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డును ఆనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ 6,999/- మాత్రమే. ఫోన్: 90307 23499 [V-681]

■ అచ్యుతాపురం - యలమంచిలి హైవేకి అతి దగ్గరలో అయ్యప్పస్వామి ఆలయం ఎదురురోడ్‌లో Opel Pride Park (VUDA అప్రూవ్) వెంచర్‌నందు S/F 250+250 చ॥గ॥ స్థలం అమ్మకం. ఫోన్: 98483 89414 [V- 2289]

■ 167 Sq.Yards LIG Plot South Facing in Madhavadhara VUDA Layout for sale. Ph : 99490 29615, 99086 32413 [V- 797016]

■ లంకెలపాలెం కమర్షియల్ సైట్ 455 గజాలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన సూట్‌బుల్ ఫర్ లాడ్జి బ్యాంక్ & డిపార్ట్‌మెంట్ స్టోర్స్ గజం : 31,000/-. సంప్ర : 81213 99496 [V- 2888]

RENT
■ కమర్షియల్ అద్దెకు 60ft రోడ్, 2 షట్టర్లు, 1200sft, దువ్వాడ బ్రిడ్జి వద్ద, స్టోర్స్/బొటిక్/క్లినిక్/ఆఫీస్/గోడౌన్‌కు అనువైనది. సంప్ర: 9177060061 [C-777269]

TO-LET
■ To - Let : 40 x20 Commercial Space 1st Floor For Rent at Dabagardens Besides Nellore Mess. Cont : 93816 54523, 83282 32514 [V-796962]

■ To - Let : 2 BHK Santha Residency 53-41-49/4, H.B Colony Near Seethammadhara. Ph : 94949 29034, 93931 03485 [V-797041]

■ To Let : 830 sft, First Floor 2 Flats, Plot No-17 at Vinayanagar Layout, Ambativalasa, Vizianagaram. Cont : 91777 55351 [V- 11781]

■ పెందుర్తి జంక్షన్, ఆనందపురం రోడ్డులో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ అద్దెకు కలదు మరియు గొడౌన్, సిమెంట్, టైల్స్ వేరే ఇతర వ్యాపారములకు షాపులు అద్దెకు కలవు. ఫోన్: 91004 36676 [V- 797066]

TO-LET COMMERCIAL
■ 600 Sft. 4th Floor, Lift, Commercial Space (Office) for Rent beside Krishna College MADDILAPALEM, Visakhapatnam. Ph: 94401 22678. [V- 2318]

Services

■ Phoenix Crew Agency వంట, ఇంటి పని, వృద్ధులకు, పేషంట్స్‌ను చిన్న పిల్లలను, 24 గం॥ చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్ టేకర్స్‌ని పంపబడును. ఫోన్: 80197 85562 [V-796963]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

HOMOEPATHY
■ Astrohomoeopathy.in Fertility n Geriartics Speciality Kirilian aura Photography. Consultation by Appointment. Ph : 80193 23239 [V- 1778]

MARRIAGE SERVICE
■ కాపు, తెలగ, తూర్పుకాపు, నాయుడులులకు పెళ్ళి సంబంధాలు చూపబడును. కాపు మ్యారేజ్ బ్యూరో రిజిస్ట్రేషన్ ఫీజ్ - 500/- ఈ ఫోన్ నెంబర్స్‌కి సంప్ర : 82973 76762, 70132 05117 [V- 797040]

www.sakshi.com

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797101]

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి & రిటైర్డైన వృద్ధులకు ఆహ్లాదకర వాతావరణంలో తక్కువ రేటుకే షేరింగ్ రూము, డాక్టర్, నర్స్ 24 గం॥ మీ ఇంటివద్దకే సేవలు @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 679]

SEPTIC TANK CLEAN
■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐయగుపారును వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 90009 29977, 90009 27171 [V-2316]

Wanted

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్: 93914 51032 [V- 797029]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167562]

■ Join as LIC Agent అదనపు ఆదాయం కోసం ఆలోచిస్తే పని జరగదు. ప్రభుత్వరంగ సంస్థ LICలో ఏజెన్సీ తీసుకోండి. 30 సంవత్సరాల అనుభవంతో చెబుతున్నా.. మీ ఆదాయానికి నేను గ్యారంటీ. బొమ్మిడి సత్యనారాయణ : 98480 17499 [V-2288]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-2930]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com

■ మా కంపెనీలో వర్క్ చేయుటకు ఎలక్ట్రీషియన్స్ & Ac Split మెకానిక్స్ కావలెను. వయస్సుతో సంబంధం లేదు. సంప్ర : 83283 75164 [V- 797092]

■ Wanted Teachers to Teach English for the Classes 9th & 10th and Social for Classes 5th & 6th. Cont : 96665 55599 [V- 2315]

■ A Reputed hydraulic industry requires for Vizag office. 1) Accountant - 3/4 yrs. Exp. (M/F) Tally, GST Cash book etc Knowledge. 2) Sale Engineer - 2/3 yrs. Exp. in industrial segment. 3) Resident Sales Engineers -3/4 yrs. exp. in industrial segment. located: Nellore / Kadapa. Please Apply with confidence to rgfluidvizag@gamil.com & can send your CV's to Whatsapp: 98480 12094. [V- 776863]

■ Work From Home to Earn No Need Experience No Fee, No Target, Free Training Class Also Plz Cont : 72860 41784 [V-797026]

■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు 19-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 10,000/- టూ 14,000/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్: 97046 37370, 99499 04532. ఫీజు లేదు. [V-26460]

■ ఉద్యోగ అవకాశాలు : వైజాగ్‌లో నూతనంగా ప్రారంభించబోవు మా సంస్థ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. పూర్తి వివరాలకు సంప్ర : 79892 80348 [V-6347]

■ Wanted Sales Executives (M/F) age Below 35 Years Walk - in - From 11am to 5 pm, Jewel Park, Ramatalkies Road. Ph : 93915 66555 [V-17856]

■ Part Time Job (5 am to 9 am) : వేకువ జామునే కార్ వాష్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. Birla Junction, Asilametta & Gajuwaka. జీతం : 5,000/-. ఫోన్: 79815 73064, 93466 88288 [V-11791]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 04041892546 [G-7994]

■ Wanted Male Principals and Marketing incharges Qualification Any Degree, Age Limit: 30 to 45 years, Salary Upto: 30,000/- Location: Vizag. Contact: 8008557071 [G-4906]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అద్యక్షుర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ Site Engineers, Quantity Surveyors, Electrical Engineers Required, 5 years. Experience in Construction Field (Job Location:Vizag Surroundings), CNR Infratech, ✆ 73862 42227, Mail ID:cnrinfratech18@gmail.com [T-3885]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
• అద్దెకు • అమ్మకం • రియల్ ఎస్టేట్ • ఫర్నీచర్స్ • ఆటోమొబైల్స్ • కంప్యూటర్స్ • సర్వీసెస్ • కావలెను
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం